# జగత్‌పల్లిలో న్యాయవిజ్ఞాన సదస్సు

పెద్దమందడి, అక్టోబర్ 15: చట్టాలపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని డిఫెన్స్ లీగల్ ఎడ్ కౌన్సిల్ ఉత్తరయ్య అన్నారు. మంగళవారం జగత్‌పల్లిలో జిల్లాన్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుటుంబ అవసరాలకు అప్పుగా తీసుకునేటప్పుడు, ఇచ్చేటప్పుడు తగిన నిబంధనలు పాటించాలన్నారు. ప్రామిసరీనోటు, చెక్కులాంటివి తీసుకోవాలని, వాటిపైన తేదీ, సంతకాలు లేకుంటే చట్టపరమైన ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి, మాజీసర్పంచ్ మద్దిలేటి, గ్రామపెద్దలు, లోక్ అదాలత్ సిబ్బంది ఉన్నారు.

# రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో నింపాలి

అయిజ, అక్టోబర్ 15: నెట్టెంపాడ్ ప్రాజెక్టు పరిధిలోని నాగర్‌దొడ్డి, ముచ్చోనిపల్లి రిజర్వాయర్లను నీటితో పూర్తిస్థాయిలో నింపాలని అయిజ రైతు సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి మంగళవారం ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పంటపొలాలకు నాగర్‌దొడ్డి, ముచ్చోనిపల్లి రిజర్వాయర్ల నుంచి సాగునీరు అందుతుందని, వానకాలం, యాసంగి పంటలకు సాగునీరు అందించాల్సి ఉన్నప్పటికీ, రిజర్వాయర్లను నింపితేనే సాధ్యపడుతుందన్నారు. వారంరోజుల వ్యవధిలో రిజర్వాయర్లను నింపకపోతే రైతులతో కలిసి రోడ్డెక్కి ధర్నాలు, నిరసనలు, నిరహారదీక్షలకు పూనుకుంటామని హెచ్చరించారు.

# యాజమాన్య పద్ధతులు పాటించాలి

మల్దకల్, అక్టోబర్ 15: శనగ సాగుపై రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా దృశ్య శ్రావణం ద్వారా శాస్త్ర వేత్తలు రైతులకు శనగ సాగుతోపాటు వరిపంటలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్త విజయ్‌కుమార్ స్లాట్ బ్రీడింగ్ ఏఆర్ఎస్‌పై వివరించారు. వరిలో చిరు పొట్ట దశలో తరచుగా వచ్చే తెగుళ్లు, పురుగులు వాటి యాజమాన్యం గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సంచాలకులు సంగీతలక్ష్మి, ఏవో రాజశేఖర్, వివిధ గ్రామాల ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలతో అనర్థాలు



బాల్యవివాహాలపై అవగాహన కల్పిస్తున్న కళాకారులు

ఉండవెల్లి; అక్టోబర్ 15: మండలంలోని భైరాపురంలో జిల్లా సాంస్కృతిక సారధి కళా బృందం ఆధ్వర్యంలో మంగళవారం బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు బాల్యవివాహాలు చేస్తే వచ్చే అనర్థాలు, చట్టాల ద్వారా అమలవుతున్న శిక్షలను ఆటపాటలతో ప్రజలకు వివరించారు. అనంతరం సైబర్ నేరాలు, రోడ్డుప్రమాదాలు, అంటరానితనం అక్షరాస్యత, మూఢనమ్మకాలు, సీజనల్ వ్యాధులుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు కేశవులు, కవిత, భూపతినాయుడు, డప్పుకృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపురంలో కుక్కల బెడద

పెబ్బేరు, అక్టోబర్ 15: శ్రీరంగాపురంలో కుక్కల బెడద ఎక్కువవుతుండడంతో జనం ఇబ్బందులకు గురవుతున్నారు. పలు వీధుల్లో గుంపులుగుంపులుగా కుక్కలు సంచరిస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. తరచూ కరుస్తుండడమే గాక, ఇండ్లలోకి చొరబడుతున్నాయని చెబుతున్నారు. కుక్కల బారి నుంచి రక్షించాలని అధికారులను కోరుతున్నారు.

## బాలల హక్కులపై అవగాహన

గట్టు, అక్టోబర్ 15: ఎంఎంఎస్, ఏపీఎం ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య కార్యాయలంలో సీసీలు, బుక్‌కీపర్‌లకు బాలల హక్కులపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం సాంబశివుడు పాల్గొన్నారు.


BLOCK BUSTER నేడే చూడండి



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

BLOCK BUSTER నేడే చూడండి



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.00,2.15,6.00,9.15

BLOCKBUSTER HIT.. నేడే చూడండి



సంధ్య 35 - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ (టికెట్ ధర: 175/-,110/-,50/-) 11.15,2.15,6.15,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.30,3.00,6.30,10.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND



సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.00,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

THE BEST FAMILY ENTERTAINER



సప్తగిరి 70 ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS LLP
MYTHRI MOVIE DISTRIBUTORS LLP